విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524 మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

బుధవారం, ఆగష్టు 27 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 312

# ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక

## ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి : మోదీ



**న్యూ ఢిల్లీ :** యావత్ ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని, ఈ సమయంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉండకూదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలని సూచించారు. మన దేశానికి వచ్చే ఇన్వెస్టర్లు ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక అయోమయం కావాలని అన్నారు. ఇందుకోసం అభివృద్ధి ఆధారిత, సుపరిపాలన విధానాలను రూపొందించేందుకు అన్ని రాష్ట్రాలు పోటీపడాలని కోరారు. గుజరాత్‌లో రెండో రోజు పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, స్వదేశీ మనకు లైఫ్? మంత్రమని అన్నారు. డబ్బులు ఎవరు పెట్టినా సరే పని మాత్రం భారతీయులతోనే జరగడమే స్వదేశీ మంత్రమని అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్?లో ఎలక్ట్రానిక్స్? ఉత్పత్తి 500శాతానికి పెరిగిందని మోదీ అభినందించారు. ముఖ్యంగా మొబైల్ ఉత్పత్తి 2,700శాతం, రక్షణ రంగ ఉత్పత్తులు 200 శాతానికి పెరిగాయని గుర్తు చేశారు. మేకిన్ ఇండియాకు ఇదో గొప్పరోజని, ఇక్కడ తయారైన వాహనాలు వందలాది దేశాలకు ఎగమతి అవుతున్నాయని తెలిపారు."భారత్‌కు అద్భుతమైన ప్రజాస్వామ్య శక్తి ఉంది. ఇంకా మనకు భౌగోళిక పరిస్థితి అదనపు ప్రయోజనం. ముఖ్యంగా భారీ సంఖ్యలో నైపుణ్యం కలిగిన వర్క్?ఫోర్స్? భారత్ సొంతం. ఫలితంగా పరస్పరం ప్రయోజనాలు కలుగుతాయి. జపాన్?కు చెందిన సుజుకీ సంస్థ భారత్?లో తయారీ చేస్తుంది. ఇక్కడ తయారీ చేసిన కార్లను జపాన్?కు తిరిగి ఎగుమతి చేస్తున్నాం. ఇది కేవలం భారత్?- జపాన్? మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచానికి భారత్?పై ఉన్న నమ్మకాన్ని ప్రదర్శిస్తోంది. మారుతీ సుజుకీ లాంటి సంస్థలు మేకిన్? ఇండియాకు ప్రచారకర్తలు. ఇక్కడ రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలు మేడిన్ ఇండియా అని రాసి అనేక దేశాలకు ఎగుమతి అవుతాయి."నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి"గణేశ్ ఉత్సవ్ సందర్భంగా మేక్ ఇన్ ఇండియాలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇవాళ్టి నుంచి దేశీయంగా రూపొందించిన విద్యుత్ వాహనాలు 100 దేశాలకు ఎగుమతి అవుతాయి. విద్యుత్ వాహనాల్లో బ్యాటరీ తయారీ ముఖ్యమైన అంశమని మనందరికీ తెలుసు. కొన్నేళ్ల క్రితం వరకు బ్యాటరీలను దిగుమతి చేసుకున్నాం. విద్యుత్ వాహనాల తయారీని బలోపేతం చేయడానికి భారత్‌లోని బ్యాటరీలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే 2017లో టీడీఎస్‌జీ బ్యాటరీ యూనిట్‌కు శంకుస్థాపన చేశాం. భారత్‌కు ప్రజాస్వామ్య శక్తితో పాటు జనాభా అనుకూలత ఉంది. అధిక సంఖ్యలో నైపుణ్యంతో కూడిన మానవవనరులు అందుబాటులో ఉన్నారు. భారత్‌లో పెట్టుబడి పెడితే భాగసామ్యం అయిన ప్రతిఒక్కరికీ లాభదాయకమే" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు




పాఠకులకు. ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు యాజమాన్యం తరపున వినాయక చవితి శుభాకాంక్షలు మీకు మీ కుటుంబాలకు ఆ వినాయ కుని ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటూ...

**గమనిక :-**

పండుగ సంధర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపు ( గురువారం ) పత్రిక వేలువడదు. తిరిగి పునర్ధర్శనం శుక్రవారం

- ఎడిటర్ -

# బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి

## ఎంపికకు బీజేపీ సన్నాహాలు



**న్యూ ఢిల్లీ :** బీజేపీనూతన అధ్యక్షుడి ఎంపికకు ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో అధ్యక్షుడి ఎన్నిక ఆలస్యమైంది. కాబట్టి బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది. ఆ మేరకు త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే పార్టీ అగ్రనాయకుల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక తర్వాత నూతన సారథి ఎంపికపై బీజేపీ వేగం పెంచనుందని, ఈ ఎంపికకు సంబంధించి ఇప్పటికే కొంతమంది వ్యక్తుల పేర్లను పార్టీ అధినేతలు పరిశీలించినట్లు సమాచారం. ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు వినిపించాయి. బీజేపీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి సామాజిక సమీకరణాలను కాకుండా పార్టీని బలోపేతం చేయగలిగే నాయకుడిని ఎన్నుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019 నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. బీజేపీ నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే 50 శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికి ముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ హర్యానా, జార?ండ్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం జరిగింది.

## ఈ నెల 30 నుంచి అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరుగనున్నాయి. మూడు లేదా ఐదు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. మొదటి రోజు జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి అసెంబ్లీ సంతాపం ప్రకటించనుంది. ఈ సమావేశాల్లో ఉపసభాపతి ఎంపిక జరుపనున్నారు. కాళేశ్వరంపై సీపీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక గురించి చర్చించనున్నట్లు తెలుస్తున్నది. ప్రత్యేక సమావేశానికి సంబంధించి ఈ నెల 29న కేబినెట్ భేటీలో ఎజెండా ఖరారు కానుంది.

## వైద్య సేవలు అందించడంలో


# రేవంత్ ప్రభుత్వం ఫెయిల్



**హైదరాబాద్, ఆగస్టు26:** తెలంగాణలో వ్యవసాయం పూర్తిగా కుప్పకూలిపోయిందనే విషాదాన్ని మరోసారి ఒక రైతు దుర్మరణం రుజువు చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. అప్పుల భాదతో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఈర్లపల్లిలో రవి నాయక్ అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా హరీష్‌రావు ట్వీట్ చేశారు.వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ఆస్పత్రులు చూపిన నిర్లక్ష్య వైఖరి రైతు మరణానికి కారణమైందని ఆరోపించారు. రైతుల ఆవేదనను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో కూడా విఫలమైందని ధ్వజమెత్తారు. ఇది కేవలం ఆస్పత్రుల నిర్లక్ష్యం కాదని, రేవంత్ ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు. రైతులను నిరాశలోకి నెట్టి, ఇటు జీవితంలోనూ అటు మరణంలోనూ వారికి గౌరవం లేకుండా చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని మాజీమంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## వచ్చే 40-50 ఏళ్ల వరకు అధికారంలో ఉంటామని

# అమిత్ షాకు ఎలా తెలుసు: రాహుల్ గాంధీ




**న్యూ ఢిల్లీ :** బీజేపీ, ఎన్నికల సంఘం ఇద్దరు కలిసి ఎలక్షన్? తేదీలను నిర్ణయిస్తారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్క భారతీయుడికి ఓటు వేసే హక్కు ఉంటుందని, రాజ్యాంగం లేకపోతే మనకు ఎలాంటి హక్కులు ఉండవన్నారు. ఒకవేళ ఓటు వేసే హక్కును కోల్పోతే, రాజ్యాంగాన్ని రక్షించుకోలేమని అభిప్రాయపడ్డారు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడు రాజ్యాంగాన్ని గౌరవించదని, ఎందుకంటే ప్రతి ఒక్కరికి సమాన హక్కులను ఇవ్వడం వారికి నచ్చదని విమర్శించారు. ఓట్? అధికార్ యాత్రలో భాగంగా బిహార్?లో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."బీజేపీ ప్రభుత్వం మరో 40-50 ఏళ్ల వరకు అధికారంలో ఉంటుందని అమిత్? షా చాలా సార్లు చెప్పారు. అప్పుడే నాకు అనుమానం వచ్చింది. వచ్చే 50 ఏళ్ల వరకు అధికారంలో ఉంటారని ఆయనకు ఎలా తెలుసు? కానీ ఈరోజు దీని వెనుక ఉన్న అసలు నిజం బయటపడింది. బీజేపీ ఓట్? చోరీ చేసిందని తేలింది. గుజరాత్?లో మొదలైన ఈ ఓట్ చోరీ 2014 నాటికి జాతీయ స్థాయికి చేరుకుంది. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకు చేరింది. నేను అబద్ధం చెప్పడం లేదు. నా వద్ద నిజాలు ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడుతాను. ఈ ఓట్? చోరీపైన ఒక్క బీజేపీ నాయకుడు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రధాని మోదీ, అమిత్? షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు.ఎన్డీఏ ప్రభుత్వం మరో 40 ఏళ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా అన్నారని, ఆ విషయం ఆయనకు ఎలా తెలుసని రాహుల్ ప్రశ్నించారు. ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లయినా అధికారంలో ఉండవచ్చని ఎద్దేవా చేశారు. కొన్నేళ్ల క్రితం గుజరాత్ ఎన్నికల్లో మొదలైన ఈ ఓట్ల చోరీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వరకు వచ్చిందని అన్నారు.

## 'ఇండియా' కూటమిలో లేని వాళ్లూ

# మద్దతు ఇస్తామంటున్నారు



**న్యూ ఢిల్లీ :** ఇండియా కూటమిలో లేని వ్యక్తులూ తనకు మద్దతిచ్చేందుకు ముందుకొస్తున్నారని, వాళ్లం దరికీ కృతజ్ఞుడిగా ఉంటానని విపక్షం తరఫు ఉపరా ష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జిస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి అన్నారు. యోగ్యత, విలువల ప్రాతిపదికన పార్టీలకు అతీతంగా తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని పార్లమెంటు ఉభయ సభల ఎంపీలను ఆయన కోరారు. దేశంలోని విపక్ష కూటమి ప్రగాఢ విశ్వాసంతో తనకు ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చిందన్నారు.అయితే అఖిలేశ్ యాదవ్ సహకారం లేకుండా ఈ ఛాన్స్ వచ్చేదే కాదని బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉత్తర్?ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో ఉన్న సమాజ్‌వాదీ పార్టీ ప్రధాన కార్యాల యంలో అఖిలేశ్, కాంగ్రెస్ నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో లేని వ్యక్తులూ తనకు మద్దతిచ్చే ందుకు సిద్ధంగా ఉన్నారన్న బి.సుదర్శన్ రెడ్డి, వారి పేర్లను వెల్లడించలేదు. ఇటీవలే తాను దిల్లీలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను, చెన్నైలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌ను కలిసినట్లు తెలిపారుఅమిత్‌షా కామెంట్‌పై ఏం చెప్పాలో ఇప్పటికే చెప్పాను!తాను మావోయి జానికి మద్దతు తెలిపానంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన ఆరోపణపై చర్చను పెంచాలనే ఆలోచన లేదని బి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. తనపై దుష్ప్రచారం చేసేందుకు అధికార పక్షం వాళ్లు యత్నిస్తున్నాం న్నారు. అమిత్‌షా కామెంట్‌పై ఏం చెప్పాలో ఇప్పటికే చెప్పానని, తన స్పందన ఈ రోజు అన్ని పత్రికల్లో ప్రచురితం కూడా అయిందని ఆయన గుర్తుచేశారు.అలాంటి మహా మనుషులు అలంకరించిన గొప్ప పదవి కోసం పోటీపడే అవకాశాన్ని తనకు ఇచ్చినందుకు విపక్ష పార్టీలకు కృతజ్ఞుడిగా ఉంటానన్నారు.నేను దక్షిణ భారతీయుడిని- హిందీలో ప్రసంగిం చడం నేర్చుకోలేదుఇప్పటికే చాలామం ది ఎంపీలతో మాట్లాడానని బి. సుదర్శన్ రెడ్డి చెప్పారు. ఉత్తర్?ప్రదేశ్ రాష్ట్ర స్టాలిన్‌ను కలిసినట్లు తెలిపారుఅమిత్‌షా కామెంట్‌పై ఎంపీల మద్ద తును కోరేందుకే లఖ్‌నవూకు వచ్చాన న్నారు. తనకు ఉప రాష్ట్రపతి పదవి లభిస్తే రాజ్యాంగ విలువల ప్రకారం బాధ్యతా యు తంగా నడుచు కుంటానని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ రామ్? మనోహర్ పెంచాలనే ఆలోచన లోహి యా, సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములా యం సింగ్ యాదవ్‌ల నుంచి తాను చాలా తెలిపారు. తాను దక్షిణ భారతీ యుడిని అయినందున, హిందీలో ఎలా ప్రసంగించాలో ఎన్నడూ సరిగ్గా నేర్చుకోలే దన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ నోటిఫికేషన్

# విడుదల చేసిన ఎన్నికల కమిషన్




**హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని జిల్లా పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది.అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.

## జిల్లాలో మంగళవారం సహా రాబోయే కొన్ని రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.**




**మెదక్ ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తక్కువ ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువులు వంటి నీటిమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, . మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమాచారం పై వెంటనే స్పందించాలని ఆయన ఆదేశించారు. సహాయక చర్యల కోసం తహసీల్దార్లు, ఎమర్జెన్సీ టీములు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగాలి.

**- వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన**
**- మెదక్ మాజీ యం.ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి.**



**మెదక్ ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి సకల కార్యక్రమాలకు ముందు ప్రథమంగా పూజించేది వినాయకుడిని.. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి కోరారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలిగిపోవాలని,ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించాలన్నారు. మట్టి గణపతే మహాగణపతి అన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల తయారీ



**చేగుంట ఆగస్టు26 మెదక్ టుడే న్యూస్** వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే వినియోగించాలనే అవగాహన పెంచేందుకు, ఈరోజు %గ్రామ% వడియారం లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినుల చేత మట్టి వినాయకులను తయారు చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లీలావతి , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ, విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు

## పర్యావరణాన్ని కాపాడుదాం

**్ష-ఏడుపాయలలో మట్టి విగ్రహాలు పంపిణీ**



**పాపన్నపేట,ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్:** మట్టి వినాయకుడిని పూజించి,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెదక్ ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దేవస్థాన రాజగోపుర ప్రాంగణంలో మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు అందజేశారు. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ పంపిణీ చేశామని వారు తెలిపారు. దేవస్థాన అర్చకులు శంకర్ శర్మ,మురళి శర్మ,రాజేష్ శర్మ,సిబ్బంది ఉన్నారు

## సెప్టెంబర్ 1వ తేదీన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**- లింగమొల్ల దర్శన్ గౌడ్ తెలంగాణ సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు**

**మెదక్ ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సి.పి.ఎస్ విధానాన్ని వర్తింపచేయడం వల్ల ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం లేక వృద్దాప్యంలో ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని,సి.పి.ఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం టీజీసీపీసేయు రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్ అన్నారు.సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం టీజీసీపీసేయు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో చేపట్టిన పాత పెన్షన్ సాధనకై సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో సి.పి.ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ మాట్లాడుతూ రిటైర్మెంట్ అనంతరం ఆర్థిక భద్రత ఉంటేనే వృద్దాప్యంలో వారు ఆత్మ గౌరవంతో జీవిస్తారని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగ విరమణ చేసిన సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ టీజీసీపీసేయు ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయుటకై రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో చేపట్టిన సి.పి.ఎస్ ఉద్యోగులతో




ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా లిమెదక్ జిల్లాలో.
జిల్లా కలెక్టరేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,కొల్చారంప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,కొల్చారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కొల్చారం కొల్చారం పోలీస్ స్టేషన్ ఎం సి హెచ్ హాస్పిటల్ కార్యాలయంలో సి.పి.ఎస్ ఉద్యోగులను కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు సి.పి.ఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ దశాబ్ద కాలంగా సి.పి.ఎస్ ఉద్యోగులు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ మహాసభలో మేము అధికారంలోకి వచ్చాక సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాగ్ధానం చేసి మ్యానిఫెస్టోలో పెట్టినప్పటికీ సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేయకుండా కాలయాపన చేయడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. పాత పెన్షన్ ప్రకటన కోసం రెండు లక్షల




పై చిలుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేశారని మన రాష్ట్రంలో కూడా సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి 1980రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో.... టీజీసీపీసేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగ నర్సింహులు మెదక్ జిల్లా అధ్యక్షులు పైతర దుర్గా ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నవాత్ చంద్రశేఖర్.టీజీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.



**- మాదక ద్రవ్యల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు కోరారు**

**మెదక్ జిల్లా నర్సాపూర్ ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్**
విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసే అలవాట్లకు దూరంగా ఉండండి.ప్రతి విద్యార్థి సైబర్ నేరల పై అవగహన కలిగి ఉండాలి.మెదక్ ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బి వి ఆర్ ఐ టి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ రోజు యాంటీ%-%ర్యాగింగ్, మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, విద్యార్థులకు అవగాహనా సందేశం ఇచ్చారు.
జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ "ర్యాగింగ్ అనేది నేరం. ఇది మన సంస్కృతి కాదు. 1997 నుండి అమల్లో ఉన్న ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, విద్యాసంస్థల నుండి తొలగిస్తాం. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలన్నీ కోల్పోతారు. కాబట్టి తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం" అని హెచ్చరించారు.అలాగే మత్తు పదార్థాలు డ్రగ్స్ పై మాట్లాడుతూ
ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం మత్తు పదార్థాల వాడకం, రవాణా, విక్రయం అన్నీ తీవ్రమైన నేరాలు. కనీసం 10 సంవత్సరాల జైలు శిక్ష, భారీ జరిమానాలు తప్పవని. యువత మత్తు పదార్థాల వలలో పడితే వారి భవిష్యత్తు నాశనం అవుతుంది. కాబట్టి డ్రగ్స్‌కు దూరంగా ఉండండి మీ జీవితాన్ని కాపాడుకోండి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సైబర్ నేరాలపై ఎస్పీ విద్యార్థులను అప్రమత్తం చేస్తూ "ఇప్పటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఫేక్ యూపీఐ లింకులు, ఓటీపీ మోసాలు, నకిలీ జాబ్ ఆఫర్లు, సోషల్ మీడియా మోసాలకు జాగ్రత్తపడాలి. ఎవరి దగ్గరా ఓటీపీ బ్యాంక్ వివరాలు పంచుకోకూడదు. మోసపోతే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ లేదాద్వారా ఫిర్యాదు చేయాలి" అని సూచించారు.విద్యార్థులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కుంటే వెంటనే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఫిర్యాదు చేసేందుకు విద్యార్థులు డయల్ 100, మెదక్ పోలీస్ కంట్రోల్ రూమ్: 87126 57888 లేదా 1930 సైబర్ హెల్ప్ లైన్ కు సంప్రదించవచ్చని తెలిపారు.







ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని హామీ ఇచ్చారు.చివరగా మాదక ద్రవ్యల నివారణ కొరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవ్ మరియు సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ మరియు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మరియు నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా శాంతి యుతంగా వినాయక చవితి సంబరాలు జరుపుకోవాలి



**- జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
పర్యావరణాన్ని పరిరక్షించడంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయం 2000 మట్టి గణపతి ప్రతిమలు పాత్రికేయులకు, జిల్లా అధికారులకు మట్టి విగ్రహాల పంపిణీ పర్యావరణ కాలుష్య రహిత వినాయక ప్రతిమలను ఉపయోగించి సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులుప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ సూచనలను పాటించాలని విజ్ఞప్తి.
పోలీస్ వారి సలహాలు సూచనలతో శాంతియుతంగా పండుగ నిర్వహించుకోవాలిజిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా మతసామరస్యాలకు ప్రతీకగా వినాయక పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో మెదక్ కలెక్టరేట్ లో 2000 వేల ఉచిత మట్టి గణపతుల కలెక్టర్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొని కలెక్టరేట్లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఇతర ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి ప్రాముఖ్యతను వివరిస్తూ వినాయక మండప నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలు అందించారు. సర్వ విఘ్నాలకు అధిపతి వినాయకుడని వినాయక చవితి పండుగను ప్రజలందరూ అత్యంత భక్తి పారవ




శ్యంతో జరుపుకోవాలని ఉద్దేశంతో జిల్లా పాలన యంత్రాం గంపటిష్ట ఏర్పాట్లు చేసిందన్నారు. విద్యుత్ లైన్‌లేదా ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మండపాలు వేయకూడదని సూచించారు. మండపాలు ఏర్పాటు చేసుకునేవారు పోలీస్ వారి అనుమతి తప్పనిసరి అని సూచించారుపారిశుధ్య నిర్వహణలో భాగంగా మండపాలు ఏర్పాటు చేయు ప్రదేశంలో తప్పనిసరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. భద్రత దృశ్య మండపాలలో ఎలక్ట్రిసిటీ, పోలీస్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, అధికారుల ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా పొందుపరచాలన్నారు.మండపాల నిర్మాణ పనులు నిపుణులకు అప్పగించండి. విద్యుత్ పనులు సొంతంగా చేయొద్దు. అని సూచించారు.మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు. ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు. అని అన్నారు.డీజేలకు అస్సలు అనుమతి లేదని రాత్రి 10గంటల తర్వాత మైక్ వాడొద్దు.అన్నారు.మైక్లు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకే ఉండాలన్నారు.మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఫైర్ సేఫ్టీ నిబంధన లు తప్పనిసరిగా పాటించాలన్నారు.వర్షాలను దృష్టిలో పెట్టుకొని మండపాలు, ఇతర ఏర్పాట్లు చేయాలి.భక్తుల తాకిడికి తగినట్లుగా మండపాల వద్ద ఏర్పాట్లు చేసుకోవాలన్నారు
విగ్రహాల తరలింపులో కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారుట్రాఫిక్ ఎక్కువగా ఉండే సమయంలో విగ్రహాలు తరలించొద్దు.రద్దీ తక్కువగా ఉండే సమయంలోనే తరలించండి. విగ్రహం ఎత్తుని బట్టి ముందుగానే రూట్ ఎంచుకోండి.
నిపుణులైన డ్రైవర్లను నియమించుకోండి. చిన్న వాహనాల్లో భారీ విగ్రహాలు తరలించవద్దన్నారు.ఏదైనా సమస్యలుంటే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1912 లేదా ఏ ఈ లైన్మన్‌లను సంప్రదించాలన్నారుఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# మెదక్ స్వచ్ఛ మున్సిపాలిటీ గా తీర్చి దిద్దాలి కలెక్టర్ రాహుల్ రాజ్






**మెదక్ ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** పరిసరాల పరిశుభ్రత- స్వచ్ఛమైన తాగునీరు ప్రజారోగ్యం ప్రత్యేక శ్రద్ధ జిల్లాలో జంతు జనన నియంత్రణ నిర్వహణ విధానాలు చర్చించిన కలెక్టర్ మెదక్ మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతూ జంతు జనన నియంత్రణ చర్యలు చేపడుతూ ప్రజారోగ్యం- స్వచ్ఛమైన తాగునీరు పరిసరాల పరిశుభ్రతపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించి న కలెక్టర్ జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. జంతు జనన నియంత్రణ కోసం చేపడుతున్న ఆపరేషన్ ల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం మున్సిపాలిటీలో పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రతలో భాగంగా. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి శానిటేషన్ సిబ్బందికి అందించాలని మెదక్ మున్సిపాలిటీ స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని వార్డు లవారీగా పట్టణ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి నివృత్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.పరిసరాల పరిశుభ్రత- స్వచ్ఛమైన తాగునీరు ప్రజారోగ్యం అంశాలను ప్రధాన ఏజెండాగా చేసుకుని ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు దోమలు పుట్టకుండా కుట్టకుండా దోమల లార్వాలను సమూలంగా నిర్మించే ందుకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ చేయాలని ఫాగింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని కాలానుగుణ వ్యాధులను సమూలంగా నిర్మూలించేందుకు పట్టణ ప్రజలు ప్రజారోగ్య, మున్సిపాలిటీ అధికారులకు సహకరించాలన్నారు. మెదక్ పట్టణంలో వ్యాపారులు ఇష్టమైన రీతిలో చెత్తను ఎక్కడ బడితే అక్కడ పార వేయకుండా కట్టుదిట్టమైన క్రమశిక్షణ చర్యలు చేపడుతూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం తగదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శ్రీనివాస్ రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం బియ్యం అందజేసిన అయిత పరంజ్యోతి




**చేగుంట ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్** చేగుంట గ్రామానికి చెందిన చింతాల రాజమ్మ అంతక్రియలకు 3000 రూపాయలు ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి నగదుగా ఇచ్చినారు. దినాలకు 50 కిలోల బియ్యం ఇచ్చినారు. పరంజ్యోతి మంచి మనసు కు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు చింతాల సిద్ధిరాములు, కటిక హరిశంకర్, శిరిగోజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సమయపాలన పాటించాలి : జిల్లా కలెక్టర్





**పాపన్నపేట,ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్:**వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులతో మర్యాదగా వ్యవహరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక,మాత్రల నిల్వలు,పలు రికార్డులు పరిశీలించారు. ప్రజారోగ్య ధ్యేయంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సిబ్బంది జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

# ఆ ధైర్య పడకండి అన్ని విధాలుగా ఆదుకుంటాం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ మండలం..ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ మండలం మాచవరం గ్రామంలో సొగ లక్మయ్య, అంజమ్మ కుమారుడు సొగ కుమార్, లావణ్య గుడిసెలు దగ్ధం కావడం తో మంగళవారం నాడు మాచవరం గ్రామానికి వెళ్లి కాలిపోయినా ఇల్లు గుడిసెలు కాలిన దృశ్యాలను పరిశీలించి కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు లక్మయ్య, అంజమ్మ లకు అన్ని విధాల ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు అలాగే కరెంటు డిపార్ట్మెంట్ ద్వారా కూడా ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాళ్లకు భరోసా ఇచ్చారు తక్షణ సాయం కింద నిత్య అవసరాలు సరుకులు అందించిన ఎమ్మెల్యేడా. మైనంపల్లి రోహిత్ రావు అడిషనల్ కలెక్టర్ నగేష్ తో ఫోన్లో కాలిపోయిన బాధితులకు 2 ఇండ్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన అడిషనల్ కలెక్టర్ నగేష్ కు ఆదేశించారు వారికి పునరావాసం కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని కుమార్ లావణ్య లకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మరియు సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్



చౌదరి ఇల్లు కాలిపోయిన బాధితులను పరామర్శించి వారు తమ స్కూల్లో నివాసం ఉండడానికి ఆశ్రమం కల్పించానున్నట్లు ఆయన ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి




ఆంజనేయులు గౌడ్ మాజీ కౌన్సిలర్ మంగ మోహన్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆఫీసుద్దీన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు


# చేగుంట అంబేద్కర్ సాక్షిగా గ్రామపంచాయతీ నిర్లక్ష్యం

**- మలేరియా, దోమల వల్ల, ప్రమాదం పెరుగుతుంది,**

**చేగుంట ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్**

చేగుంట గ్రామ పంచాయతీ దగ్గర నుండి గ్రామాల వరకు పారిశుద్ధ్యం దారుణ స్థితిలో ఉంది. ఎక్కడ చూసినా చెత్త, పిచిగడ్డి,దర్శనం కలిగిస్తుంది. చేగుంట పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చుట్టుపక్క ఉన్న కాలనీవాసు లు,బీభత్సంగా చెత్తతో పాటు మద్యం బాటిల్లు, అంబేద్కర్ విగ్రహం ముందు వేస్తున్నారు, ఈ విషయం పైన అనేకసార్లు ఇక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు ఎన్నోసార్లు అధికారులకు అంబేద్కర్ విగ్రహం దగ్గర చెత్త వెయ్యనీయకూడదని విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు.చెత్త, దోమల, వల్ల, మలేరియా, డెంగ్యూ,జ్వరం లాంటిది వస్తాయని ఆటో డ్రైవర్లు, అక్కడికి వచ్చిన ప్రయాణికులు భయాందోళన పడుతున్నారు, ఈ విషయం పైన అధికారులు వెంటనే స్పందించగలరని వారు కోరారు, ఈ కార్యక్రమంలో, ఆటో డ్రైవర్ కట్ట శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌడ్, శ్రీకాంత్, పాల్గొన్నారు,





# గణేష్ మండలి నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలి: జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాస రావు, వెల్లడి

**మెదక్ ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదు. గణేష్ మండపాలను ఎవరికి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను.గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై" ఈవ్ టీజింగ్" జరుగకుండా చూడవలెను. ప్రజలకు అసౌకర్యం కలగకుండా డీజే / హైఫై సౌండ్స్ వాడకండి. గుండె జబ్బులు, బీపీ ఉన్నవారు, వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదు. సౌండ్ 12 డెసిబెల్స్ దాటరాదు.రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు వాడకూడదు. గౌరవ సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలి, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.డి.జే లు పూర్తిగా నిషేదం తీసుకోవాలి. మైక్ పర్మిషన్ కోసం సంబంధిత డి.ఎస్.పి ని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలి.. విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ను ఉపయోగించాలి. ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా డయల్ 100కు ఫోన్ చేయగలరు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-57888 కు తెలపాగలరు. ప్రతి గణేష్ మండపంలో ఉదయం- రాత్రి కనీసం 2-3 కమిటీ సభ్యులు ఉండాలి. పోలీసులు చెకింగ్కు వచ్చినప్పుడు కనిపించాలి. అసాంఘిక చర్యలు జరగకుండా చూడాలి.ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అపరిచిత " వ్యక్తుల గూర్చి సమాచారం తెలియజేయాలి. మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచూలు వదిలినట్లయితే వాటిని తాకరాదు. అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపండి.గణేష్ మండలి మొక్క పూర్తి వివరములు నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకు వెళ్తారనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి.గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను . గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే




వేదిక చాలా బలంగా ఉండేటట్లు చూసుకోవాలి. మేకలు, కోతులు, కుక్కలు ఇతర జంతువులు రాకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలి.గణేష్ మండలి వద్ద పూజా కార్యాక్రమంలో " క్యూ " పద్ధతి పాటించాలి. "బారికేడ్లను " విధిగా ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వైరు తో ప్లాస్టిక్ పి.వి.సి పైప్ ద్వారా లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. పూర్తి సురక్షితమైన కవరుతో ఉన్న ఫ్లోడ్ లైట్స్ గణేష్ మండళ్ల వద్ద ఏప్పుడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలి, మరియు "ఫైర్ బాల్స్" సమకూర్చుకోవాలి యువకులు కోపతాపాలకు వెళ్లకుండా" సంయమనం" పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎటువంటి " రూమర్స్" పుకార్ల ను నమ్మరాదు. ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నిరంతర పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడింది.. సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను వ్రాసి పెట్టు కోనగలరు.వీలైనంతవరకు మట్టి తో చేసిన, తక్కువ ఎత్తు గల గణపతులను ప్రోత్సహించండి. పర్యావరణాన్ని కాపాడండి. నిర్వాహకులు మండపాల దగ్గర వచ్చే భక్తులను "క్యూ"లో నిలబెట్టవలెను. వారి వాహానాలను పద్ధతి ప్రకారంగా పార్కింగ్ చేయించవలెను గణేష్ భక్తులు, నిర్వాహకులు మద్యపానానికి దూరంగ ఉండవలెను.గణేష్ మండళ్ల వద్ద" పేకాట" ఇతర జూదములు ఆడరాదు. గణేష్ ఉత్సవాలలో" టపాసుల" నిషేదం గలదు.నిమజ్జనం రోజు పోలీసు వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ విగ్రహాన్ని (రథం ను ) "క్యూ" లో ఉండే విధంగా చర్యలు తీసుకోగలరు.ప్రతి రథానికి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి.నిమజ్జనం రోజు వీలయినంత వరకు చిన్న పిల్లలు ఉండకుండా చూసుకోవాలి.ఎక్కువ జనసమూహం ఉన్నప్పుడు దొంగతనాలకు ఆస్కారము ఎక్కువగా ఉంటుంది. కాబట్టి చిల్లర దొంగల పై జాగ్రత్త వహించాలి, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండినిమజ్జనం రోజు భజన కార్యక్రమం చేసేవారు సంబంధిత దాన్ని అనుకరిస్తూ భక్తి భావంతో మెలుగవలెను. అనుమతి తీసుకొనవలెను.నిమజ్జనం రోజు వారి అనుకూలంగా బావులలో, చెఱువులలో కాలువలలో లేదా మంజీర మొదలగు చోట్ల వేసేటప్పుడు పెద్దవారు మాత్రమే ముందుకు వెళ్లి విగ్రహన్ని వేయాలి. ప్రత్యేకంగా ఈత వచ్చిన వారు ఉండవలెను. పోలీస్ వారి సూచనల మేరకు నిమజ్జనం చేయవలను.నిమజ్జనం రోజు కొన్ని ప్రాంతాలలో చిన్న పిల్లలు వెల్లడం జరుగుతుంది. అలా కాకుండా ప్రతీ గణేష్ ని నిమజ్జనం చేసే రోజు తప్పక పెద్దవాళ్లు ఉండవలెను. ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా వెళ్లి జాగ్రత్తగా ఇంటికి చేరుకోవలెను. కొన్ని మారుమూల గ్రామాలలోని ప్రజలు గ్రామ శివారులో గల చెఱువులో లేదా నీటి కుంటాలలో గణేష్ నిమజ్జనం చేయాడానికి ప్రయత్నిస్తారు. అటువంటి వాటిలో గతంలోనే ప్రొక్లేన్స్ ద్వారా పెద్ద పెద్దగా మట్టి తీసివేయడం వలన అక్కడ నీరు ఎక్కువగా నిల్వ ఉన్నా కాని కొద్దీగా ఉన్నట్లు కనబడును. కావున ఇటువంటి ప్రదేశాలలో సంబందిత పెద్ద వారు సరియైన జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరానుకూలంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.నిమజ్జనంచేసే సమయంలో ఎవ్వరు కూడా విన్యాసాలు చేయకూడదు. సెల్ఫీలు దిగవద్దు. వినాయక విగ్రహం తీసుకొని వచ్చే రోడ్డులో కానీ వినాయక విగ్రహం తీసుకొని వెళ్లే రూటులో కానీ ఎంత ఎత్తు గలదో అట్టి దారి పొడవున ముందుగానే చూసుకోవాలి. ఎక్కడ ఎలాంటి ప్రమాదము జరగకుండా ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు పాటించవలెను.ప్రజలు పోలీసులకు ఎల్లప్పుడు సహకరించవలెను. ఎస్పీ తెలిపారు

# మట్టి గణపతిని పూజి ద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**చేగుంట ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్**

శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే అంశంపై చేగుంట గ్రామంలో పాఠశాల నుండి గాంధీ చౌరస్తా వరకు విద్యార్థిని విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో విద్యార్థులచే ప్రజలకు మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం,, రసాయనా ల తో కూడుకున్న గణపతుల ను పూజించడం తగ్గిద్దాంఅని ప్రజలకు అవగాహన కల్పించారు .ఈరోజు నీరు గాలి కలుషితమైనందున, కలుషితంలో భాగంగా ఈ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కూడుకున్న వినాయక విగ్రహాలను ఆరాధించి నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జల కాలుష్యం అవుతుంది కావున మట్టి గణపతి ప్రాముఖ్యతను ప్రజలకు




వివరించడం జరిగింది. అలాగే గ్రామ ప్రజలకు విద్యార్థుల చే మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణన్ పాఠశాల




డైరెక్టర్ పులబోయిన నాగరాజు, రేణుక లింగమూర్తి, ఉపాధ్యాయులు కృష్ణ, నసీర్, భాస్కర్, బాలరాజు,సరిత, శాంతి ,స్వప్న . విద్యార్థిని విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
బుధవారం, ఆగష్టు 27 2025

# కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా కాంగ్రెస్ వ్యక్తిగానే మరణిస్తా

**బెంగళూరు:** అసెంబ్లీలో ఒక చర్చ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రార్థనా గీతాన్ని ఆలపించడం చర్చనీయాంశం కావడంతో కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా స్పందించారు. ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతం ఆలాపనపై కాంగ్రెస్ నేతలు, విపక్ష 'ఇండియా' కూటమి పార్టీల మనోభావాలను గాయపరిచి ఉంటే తాను క్షమాపణ చెప్పడానికి సిద్ధమని అన్నారు.మంగళవారంనాడిక్కడ మీడియాతో డీకే శివకుమార్ మాట్లాడుతూ, బీజేపీని విమర్శించేందుకు తాను ఆ పాట పాడానని వివరణ ఇచ్చారు. అయితే కొందరు రాజకీయ ప్రయోజనాలతో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారని చెప్పారు. ఎవరి మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశం తనకు లేదని అన్నారు. అలా ఎవరైనా అనుకుంటే క్షమాపణలు చెబుతానని చెప్పారు. 'నేను తప్పు చేశానని అనుకోవడం లేదు. తప్పు చేశానని ఎవరైనా అనుకుంటే ఇప్పటికీ క్షమాపణ చెప్పేందుకు నేను సిద్ధమే' అని అన్నారు.గాంధీ కుటుంబం, కాంగ్రెస్‌పై తనకు తిరుగులేని నిబద్ధత ఉందని, తన నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరని డీకే స్పష్టం చేశారు. 'గాంధీ కుటుంబం నాకు దైవం. కాంగ్రెస్ వ్యక్తిగానే పుట్టాను. కాంగ్రెస్ వ్యక్తిగానే



మరణిస్తాను' అని చెప్పారు. పార్టీలకు అతీతంగా తనకు ఎందరో మిత్రులు, అనుచరులు ఉన్నారని, అందరి మనోభావాలను గౌరవిస్తానని తెలిపారు. తాను ఎవరికన్నా పెద్ద కాదని, కష్ట సమయంలో ఎవరున్నా వారికి అండగా నిలబడేందుకు తాను జీవితాంతం కట్టుబడి ఉంటానని చెప్పారు.అసలేం జరిగిందిచిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటపై ఆగస్టు 21న అసెంబ్లీలో జరిగిన చర్చలో డీకే పాల్గొంటూ, ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతం 'నమస్తే సదా వత్సలే మాతృభుమే'లోని రెండు లైన్స్ ఆలపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంభవించిన తొక్కిసలాట ఘటన వివరాలు తనవద్ద ఉన్నాయని చెబుతూ... ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. దీనిపై బీజేపీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత బీకే హరిప్రసాద్ దీనిపై స్పందించారు. ఉప ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రార్థనా గీతం ఆలపించి ఉంటే.. ఈ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌తో సహా అందరికీ చెందినది కాబట్టి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఆయన గీతం ఆలపించి ఉంటే ఆయన క్షమాపణ చెప్పాల్సి ఉంటుందని అన్నారు.

# జపాన్‌లో పర్యటించనున్న ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** రెండు రోజుల పాటు జపాన్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. విదేశాంగ శాఖ ప్రతినిధి విక్రమ్ మిశ్రీ ఈ విషయాన్ని ఇవాళ వెల్లడించారు. ఆగస్టు 29వ తేదీన మోదీ జపాన్ వెళ్లనున్నట్లు ఆ శాఖ పేర్కొన్నది. జపాన్ ప్రధాని షిగేరు ఇషిబాతో ఆయన మాట్లాడుతారు. 2014లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 8 సార్లు జపాన్‌కు వెళ్లారు. రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. జపాన్ నుంచి ఆయన నేరుగా చైనాకు వెళ్తారు.విదేశాంగ శాఖ కార్యదర్శి మీడియాతో మిశ్రీ మాట్లాడుతూ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సమావేశాలు జరగనున్నట్లు చెప్పారు. ఆ మీటింగ్‌లకు చెందిన అంశాలను ఫైనలైజ్ చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై అప్‌డేట్స్ ఇస్తామన్నారు. భారత్, జపాన్‌కు క్వాడ్ గ్రూపు దేశాలు కీలకమైనవన్నారు. జపాన్‌లో పర్యటన ముగిసన తర్వాత చైనీస్ పోర్టు నగరం తియాంజిన్‌కు మోదీ వెళ్తారు. అక్కడ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ ఒకటి వరకు జరిగే షాంఘై సహకార సంస్థ మీటింగ్‌కు హాజరవుతారు.

# పదవులపై ఉన్న శ్రద్ధ. ప్రాజెక్టులపై లేదు

**- టీబీ డ్యాం భద్రత మరిచిన సిద్దరామయ్య ప్రభుత్వం**

**- ప్రతిపక్ష నాయకుడు అశోక్ మండిపాటు**

**బళ్లారి(బెంగళూరు):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయాలపై, పదవులను కాపాడుకోవడంపై ఉన్న ఆసక్తి రైతులపై కానీ, ప్రాజెక్టులపై కానీ లేదని ప్రతిపక్షనాయకులు అశోక్ మండిపడ్డారు. సోమవారం తుంగభద్ర డ్యామ్‌ను బీజేపీ నాయకుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా అశోక్ మీడియాతో మాట్లాడుతూ సీఎం సిద్దరామయ్యకు పదవిని కాపాడుకునేందుకే సమయం సరిపోలేదని, రైతుల బాగోగులు మరిచే పోయారన్నారు.దీనికి ప్రధాన ఉదాహరణ టీబీ డ్యాం పరిస్థితేనన్నారు. గతేడాది క్రస్ట్‌గేటు కొట్టుకుపోయి రైతులు ఎంతో ఆందోళనకు గురయ్యారని, ప్రబుత్వం అప్పుడు హడావుడి చేసిందే కానీ తర్వాత డ్యామ్ భద్రతపై దృష్టి పెట్టింది లేదన్నారు. ఎందరో రైతులకు జీవనాడి అయిన తుంగభద్రను విస్మరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని గేట్లను మార్చి డ్యామ్‌ను కాపాడాలన్నారు.నవంబర్‌లో రాష్ట్ర రాజకీయాలు మారనున్నాయని, సీఎం దిగిపోవచ్చన్నారు. పదవులు కాపాడుకునేందుకు అధికార పార్టీ నాయకులు



తాపత్రపడుతున్నారే కానీ తుంగభద్ర డ్యాం గురించి, రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. తుంగభద్ర డ్యాం భద్రతపై దృష్టి పెట్టకపోతే కర్నాటక, ఆంధ్ర రెండు రాష్ట్రాల రైతులూ నష్టపోక తప్పదన్నారు. ఇప్పటికి అధికారుల లెక్కల ప్రకారం 140 టీఎంసీల నీరు నదికి వెళ్లాయని, దీని వల్ల ఎవరికి నష్టం అని అన్నారు.హిందూ దేవాలయాలపై కాంగ్రెస్ కుట్ ధర్మస్థల అంశంపై కాంగ్రెస్ వాళ్లు కావాలనే గొడవ సృష్టిస్తున్నారని, ఇది హిందూ దేవాలయాలపై కుట్రేనని ప్రతిపక్ష నేత అశోక్ అన్నారు. హొస్పేట్‌లో టీబీ డ్యాం పరిశీలించిన అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ హిందూ దేవాలయాలే లక్ష్యంగా ఇటీవల సోషల్ మీడియాలో కథనాలు సృష్టిస్తున్నారన్నారు. దీని వెనుక పెద్ద ముఠా పనిచేస్తోందన్నారు. మాస్క్ మ్యాన్ అనన్యభట్ వీరం తా పాత్రధారులు. ప్రభుత్వం ముసుగు వేసుకున్న వ్యక్తి వెనుక ఉందిప్రభుత్వమే అతనికి మద్దతు ఇస్తోందన్నారు. అనామకుడి మాట విని సిట్ ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ముసుగు వేసుకున్న వ్యక్తిని ముసుగు తీయమని తాను గతంలో రెండుసార్లు చెప్పాను. అతను ముసుగు తీసేసి ఉంటే అతను దొంగ అని తెలిసి ఉండేది. అతను మతం మారిన వ్యక్తి అని తెలిసింది. గ్రామం మొత్తం ముసుగు వేసుకున్న వ్యక్తిని ప్రశ్నిస్తున్నారని అశోక్ అన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో రచ్చ చేస్తోందన్నారు.

# భారత్ శాంతిని కోరుకునే దేశం : సీడీఎస్ అనిల్ చౌహాన్



**న్యూఢిల్లీ:** భారత్ శాంతిని ప్రేమించే దేశమని, కానీ దాన్ని తప్పుగా భావిస్తే పరిణామాలు వేరేగా ఉంటాయని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. ఎల్లప్పుడూ శాంతివాదులు కాలేమని, అవసరమైనప్పుడల్లా తిరిగి దాడి చేయడానికి దేశం సంసిద్ధంగా ఉంటుందని చెప్పారు. 'మీరు శాంతిని కోరుకుంటే, యుద్ధానికి సిద్ధం' అనే లాటిన్ కోట్?ను ప్రస్తావించారు. ఈ మేరకు మధ్యప్రదేశ్?లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు.వేగంగా, నిర్ణయాత్మకంగా ఉండాలి! భారతదేశ సైనిక శక్తిని పెంపొందించడానికి సన్నాహాల్లో భాగంగా మూడు దళాల మధ్య ఎక్కువ సమన్వయం అవసరమని సీడీఎస్? నొక్కిచెప్పారు. భూమి, సముద్రం, గాలి, సైబర్, అంతరిక్షంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో మన ప్రతిస్పందన ఏకీకృతంగా, వేగంగా, నిర్ణయాత్మకంగా ఉండాలని అన్నారు. భవిష్యత్ యుద్ధభూమి సేవా సరిహద్దులను గుర్తించదని, దీనికి ఉమ్మడి ఆలోచన, ఉమ్మడి ప్రణాళిక అవసరమన్నారు.ఈ సెమినార్ శక్తిని ప్రదర్శించడం గురించి కాదు. భాగస్వామ్య కార్యాచరణ అవగాహనను రూపొందించడం గురించి. కలిసి పోరాడటానికి మాత్రమే కాకుండా కలిసి ఆలోచించడానికి కూడా మనం సిద్ధం కావాలి" అని ఆయన అన్నారు. రణ్ సంవాద్ సైనిక నిపుణులను వ్యూహాత్మక సంభాషణలో ముందుకు తీసుకువస్తుందని తెలిపారు. ఈ కొన్ని ఉమ్మడి సిద్ధాంతాలు, సాంకేతిక దృక్పథం, సామర్థ్య రోడ్‌మ్యాప్ విడుదలవుతుంది.

# అసోంలో తెలుగు వైబ్స్ 'ఆపరేషన్ సిందూర్' థీమ్‌తో 41 అడుగుల గణపయ్య

**అసోం:** అసోంలోని గువాహటి వినాయక చవితి సంబరాలకు సిద్ధమవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' థీమ్ తో 41 అడుగుల గణపయ్య కొలువుదీరనున్నాడు. ఈ విగ్రహాన్ని గువాహటిలో తెలుగు ప్రజలు పెడుతున్నారు. నగరంలోని ఫటాసిల్ అంబారీ వద్ద ఉన్న 41 అడుగుల ఎత్తైన ఈ గణేశ్ విగ్రహం ఈశాన్య ప్రాంతంలోనే అత్యంత ఎత్తైనదిగా నిలవనుంది. గత నాలుగు దశాబ్దాలుగా అసోం తెలుగు అసోసియేషన్, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూత్ క్లబ్?తో కలిసి గణేశ్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో గువాహటిలో తెలుగువారు జరుపుకునే వినాయక చవితి వేడుకల ప్రత్యేకతలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.ఉగ్రదాడి మృతులకు నివాళిగా స్పెషల్ థీమ్'ఆపరేషన్ సిందూర్' థీమ్?తో గువాహటిలో తెలుగువారు ఏర్పాటు చేయనున్న గణేశ్ విగ్రహాన్ని చూసేందుకు వేలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వహకులు భావిస్తున్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ఇక్కడ తొలుత ప్రారంభమైన వినాయక చవితి వేడుకలు, ఇప్పుడు ఘనంగా జరుగుతున్నాయి. గణేశ్ మండపాల వద్ద తెలుగు కుటుంబాలు భక్తి పాటలతో భజనలు చేస్తారు. వివిధ వర్గాల ప్రజలు విఘ్నేషుడి మండపాన్ని చూసేందుకు తరలివస్తుంటారు. అసోంలో తెలుగువారి కుటుంబాల్లో జన్మించిన పిల్లలు తెలుగు భజన పాటలు పాడతారు. పెద్దలు హిందూ పురాణగాథల గురించి వారికి చెబుతారు.'స్వగ్రామానికి వెళ్లిన భావన' "తెలుగువాళ్లు ఆంధ్ర, తెలంగాణ నుంచి వందల మైళ్ల దూరం నుంచి వచ్చి గువాహటిలో నివసిస్తున్నారు. కానీ ప్రతి గణేశ్ చతుర్థికి తెలుగువారు ఒక దగ్గరకు చేరుకుంటారు. వారు స్వగ్రామానికి వెళ్లినట్లు హృదయాలు ఉప్పొంగిపోతాయి. మన కుటుంబాలతో కలిసి పూజలు చేస్తున్నట్లుగా అనిపిస్తుంది" అని అసోం తెలుగు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.





శ్రీనివాసరావు తెలిపారు. గణేశ్ చతుర్థి కేవలం ఆచారాల గురించి మాత్రమే కాదన్నారు యువ మండల్ కార్యదర్శి చౌదరి గోవింద. ఇది జ్ఞాపకశక్తి, గుర్తింపు, కృతజ్ఞతకు సంబంధించినదిగా తెలిపారు. "తెలుగు కమ్యూనిటీకి చెందిన పిల్లలు పాఠశాలలో అస్సామీ మాట్లాడవచ్చు. కానీ వారు గణేశుడి ముందు నిలబడినప్పుడు వారు ఎవరో తెలుసుకుంటారు. గణేశుడు విఘ్నాలను తొలగించేవాడు. ఆయన పహల్గాం ఉగ్రదాడిలో మరణించినవారి ఆత్మకు శాంతి, వారి కుటుంబాలకు బలం చేకూర్చుతాడు" అని గోవింద అభిప్రాయపడ్డారు.ఆరు రోజులపాటు వేడుకలుఈ ఏడాది వినాయక చవితి వేడుకలు విభిన్నంగా జరగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ థీమ్?తో ఈ ఏడాది పండల్?ను ఏర్పాటు చేయనున్నారు. ఆరు రోజుల పాటు గణేషుడిని మండపంలో ఉంచి, ఆ తర్వాత నిమజ్జం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రూ. 14 లక్షల బడ్జెట్ ఉంది. ప్రతిరోజూ 10,000 మందికి పైగా భక్తులు ఈ వేదికను సందర్శిస్తారని నిర్వహకులు భావిస్తున్నారు.అసోంలో 2లక్షల మంది తెలుగువారుగువాహటిలో సుమారు 10,000 మంది తెలుగు ప్రజలు నివసిస్తున్నారని తెలుగు అసోసియేషన్ కార్యదర్శి కె. శ్రీనివాస్ రావు తెలిపారు. తెలుగు ప్రజలు ఫటాసిల్, భంగాగర్, నూన్మతి, బాామునిమైదాం, బారువా రోడ్, మాలిగావ్, పాండు, ఉత్తర గువాహటిలో ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం మీద అసోం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల మంది తెలుగు ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. 1960లలో తెలుగు ప్రజలు అసోంకు వలస రావడం ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రధానంగా రైల్వేలు, ఆరోగ్య రంగం, గువాహటి మున్సిపల్ కార్పొరేషన్, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాల కోసం ఇక్కడకి వచ్చారన్నారు. ఆ తర్వాత అనేక తెలుగు కుటుంబాలు ఇక్కడే శాశ్వత నివాసితులుగా మారిపోయానని వెల్లడించారు."నా చిన్నప్పుడు నా తండ్రి 1973లో గువాహటికి వచ్చారు. కాలక్రమేణా మేము దక్షిణాది సంప్రదాయాలను గౌరవించడమే కాకుండా అస్సామీ సంస్కృతిని పాటిస్తున్నాం. మేము అస్సామీ మాట్లాడుతాం. తెలుగును అర్థం చేసుకోగలం. అస్సాం వాసులు, మేము కలిసి ఒకరి పండుగలను ఒకరు జరుపుకుంటాం. మా మధ్య పరస్పర ప్రేమ, సహకారం ఉంది" అని శ్రీనివాసరావు చెప్పారు.తెలుగు ప్రజలకు గణేశ్ చతుర్థి ఒక ఎమోషనల్ గువాహటిలో నివసించే తెలుగు సమాజానికి, గణేశ్ చతుర్థి కేవలం ఒక పండుగ కంటే ఎక్కువ. ఇది జ్ఞాపకాల గుండె చప్పుడు. తమ మూలాల ఉన్నవారిని కలుసుకునేందుకు అరుదైన వేదిక. "మాకు హిందూ విశ్వాసాలపై అపారమైన నమ్మకం. గణేశ్ చతుర్థినాడు భారీ గణేశ విగ్రహాన్ని చూసినప్పుడు అస్సామీ స్నేహితులు మాతో కలిసి గణపతి బప్పా మోరియా అని నినదిస్తారు" అని తెలుగు సమాజానికి చెందిన ఓ వ్యక్తి తెలిపారు.

# ఆప్ మాజీ మంత్రి ఇంట్లో ఈడీ సోదాలు



**ఢిల్లీ:** దిల్లీ మాజీ మంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు చేపట్టారు. ఆయన ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆసుపత్రుల నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు జరిగాయి. ఈడీ అధికారులు దిల్లీలోని భరద్వాజ్ ఇంటితో పాటు మరో 12 ప్రాంతాల్లో ఏకకాలంలో దర్యాప్తు నిర్వహించారు.ఈ కుంభకోణానికి సంబంధించి ఈ సోదాల్లో కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులను ఈడీ ప్రశ్నించింది. గతంలో కూడా ఈ కేసు విషయంలో పలుమార్లు సోదాలు జరిగాయి. ఈసారి నేరుగా మాజీ మంత్రి నివాసంలోనే సోదాలు చేయడం ఈ కేసులో కీలక మలుపుగా పరిగణిస్తున్నారు. ఆప్ ప్రభుత్వంపై ఈ ఆరోపణలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ కేసుపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు, సోదాలు జరిగే అవకాశం ఉంది. ఈ పరిణామాలు దిల్లీ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి.

# ముంబైలో గణేశ్ చతుర్థి సందడి ఆకట్టుకుంటున్న గణనాథులు మీరూ ఓ లుక్కేయండి.



**ముంబై ఆగస్టు 27.** గణేశ్ చతుర్థి. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలకు యావత్ దేశం సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రధాన నగరాల్లో 'జై బోలో గణేశ్ మహారాజ్‌కీ జై..' అంటూ నినాదాలు మార్మోగిపోతున్నాయి. విభిన్న ఆకృతుల్లో కొలువుదీరే వినాయకుల కోసం మండపాలు కూడా సిద్ధమవుతున్నాయి. కొన్నిచోట్ల ఖరీదైన గణేశ్ మూర్తులను ఏర్పాటు చేస్తుండగా.. మరికొన్ని చోట్ల భారీ సెట్టింగ్‌లతో తాత్కాలిక మండపాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారన్న విషయం తెలిసిందే. అక్కడ కొలువుదీరే గణనాథులు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఆ గణనాథులను మీరూ చూసేయండి మరి..లాల్ బాగ్చా రాజా..ముంబైలో గణేశ్ చతుర్థి అంటే ముందుగా గుర్తొచ్చేది 'లాల్ బాగ్చా రాజా' గణనాథుడు. హైదరాబాద్‌లో ఖైరతాబాద్ మహా గణపతి ఎంత ఫేమస్సో ముంబై వాసులకు ఈ గణనాథుడు అంత ఫేమస్. 1934 నుంచి లాల్‌బాగ్చా మార్కెట్‌లో కొలువుదీరే ఈ గణనాథుడి వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతాయి. సినీ సెలబ్రిటీల నుంచి రాజకీయ నాయకుల వరకూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ గణనాథుడిని ఈ ఏడాది కూడా 'లాల్ బాగ్చా రాజా' పూజలకు సిద్ధమయ్యారు.

# చంద్రబాబు నుంచి రేఖా గుప్తా సీఎంలపై జరిగిన దాడులు

**ఢిల్లీ:** దిల్లీ సీఎం రేఖా గుప్తా సివిల్ లైన్స్‌లోని తన అధికారిక నివాసంలో 'జన్ సున్ వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఆమెపై ఇటీవలే దాడి జరగడం తీవ్ర కలకలం రేపింది. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు ముఖ్యమంత్రికి పత్రాలను అందిస్తూ ఆమెపై ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. అలాగే సీఎంను చెంపదెబ్బ కొట్టి, ఆమెను వెనక్కి తోసేయడానికి యత్నించాడు. తక్షణమే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకొని నిందితుడిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచనలంగా మారింది. ఈ క్రమంలో కట్టుదిట్టంగా భద్రత ఉండే ఈ ముఖ్యమంత్రిపై దాడి జరగడం ఇదే మొదటిసారినా? దేశంలో ఇప్పటివరకు ముఖ్యమంత్రులపై జరిగిన దాడులు ఎన్ని? ఎవరెవరిపైఅటాక్ జరిగింది? ఆ విషయాలు తెలుసుకుందాం.కేజ్రీకి చెంపదెబ్బ2019 ఏప్రిల్ 5న దిల్లీ అప్పటి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్?పై దాడి జరిగింది. న్యూదిల్లీలోని మోతీ నగర్‌లో ఓపెన్ టాప్ జీపులో రోడ్ షో చేస్తుండగా ఓ దుండగుడు వచ్చి అరవింద్ కేజ్రీవాల్‌ను చెంపదెబ్బ కొట్టాడు. దీంతో ముఖ్యమంత్రి బ్యాలెన్స్ కోల్పోయారు. జీపు నుంచి కింద పడిపోతుండగా మద్దతుదారులు ఆయనను పట్టుకున్నారు. ఈ దాడిలో



నిందితుడుని సురేశ్ (33)ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడు కైలాశ్ పార్క్‌లో విడిభాగాల వ్యాపారి అని గుర్తించారు.సీఎం ముఖంపై కారం2018 నవంబరు 20న కేజ్రీవాల్?పై దాడి జరిగింది. అనిల్ శర్మ అనే వ్యక్తి దిల్లీ ముఖ్యమంత్రికి ఒక లేఖ అందజేశాడు. ఆ తర్వాత ఆప్ అధినేత పాదాలను తాకడానికి కిందికి వంగాడు. ఆపై వెంటనే తన వెంట తెచ్చుకున్న కారం పొడిని కేజ్రీ ముఖం విసిరాడు. వెంటనే నిందితుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన దిల్లీ సచివాలయం లోపల జరిగింది.సీఎంపై షూ విసిరిన వ్యక్తి 2016 ఏప్రిల్ 9వ తేదీన దిల్లీలో ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా సరి-బేసి పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతున్నట్లు మీడియా సమావేశంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆ సమయంలో దిల్లీ ముఖ్యమంత్రిపై వేద్ ప్రకాశ్ అనే వ్యక్తి షూ విసిరాడు. వెంటనే పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత కోర్టులో ప్రవేశపెట్టారు.కేజ్రీవాల్ కారుపై దాడి016 ఫిబ్రవరి 29న దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్?పై దాడి జరిగింది. పంజాబ్?లోని లూథియానాలో కేజ్రీవాల్ కారుపై ఇనుప రాడ్లు, కర్రలతో కొందరు దాడి చేశారు.కేజ్రీపై సిరా దాడి2016 జనవరి 17న కేజ్రీవాల్?పై భావన ఆరోరా అనే మహిళ సిరా చల్లి నిరసన తెలియజేసింది. దిల్లీలో ఛత్రసల్ స్టేడియంలో సరి-బేసి వాహన విధానం విజయవంతం ప్రజలకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో సీఎం ప్రసంగిస్తుండగా, వేదికకు దగ్గరగా వెళ్లిన భావనపై సిరాతో దాడి చేసింది. ఈ దాడి బీజేపీ కుట్రలో భాగమని ఆప్ అప్పట్లో విమర్శించింది.

# ట్రంప్ కుడిచేతిపై మిస్టీరియస్ మార్క్



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే పలు ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులపై కమిలిన గాయాలు కనిపించడం ఇటీవలే కలకలం రేపుతోంది. తాజాగా ట్రంప్ కుడిచేతి వెనుక భాగంలో ఓ తెల్లటి మార్క్ కనిపించింది. సోమవారం ఓవెల్ ఆఫీస్ లో జరిగిన సమావేశం సందర్భంగా అది కెమెరాకు చిక్కింది. దీంతో ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన రేకెత్తించింది. ఇది చూసిన ట్రంప్ మద్దతుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వింత వ్యాధితో బాధపడుతున్నారంటూ వదంతులు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇటీవలే కనిపించాయి. ఆ తర్వాత న్యూజెర్సీలో జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ తిలకించేందుకు వచ్చిన ట్రంప్ కాస్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కనిపించారు. కాళ్ల వద్ద నరాలు ఉబ్బిపోయినట్లుగా, కుడి చేతిపై పలు చోట్ల వాపు ఉన్నట్లు కెమెరా కంట పడింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ కుడి అరచేతి వెనుక ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆ కమిలిన గాయాన్ని దాచేందుకు అధ్యక్షుడు మేకప్‌తో కవర్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095- 9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..